బాధ్యతల స్వీకరణ

పాతపట్నం: ఎంఈఓ-2గా సి.హెచ్.తిరుమలరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కవిటి మండలం పెద్దమెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తూ ఇక్కడకు వచ్చారు. తిరుమలరావుకు ఎమ్మార్సీ కార్యాలయంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కణుగులవలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నాలుగేళ్ల పాలనలో గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, స్థానిక ఎంపీటీసీ పొన్నాడ అనసూయమ్మ పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

బూర్జ: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ పుట్టినరోజు సందర్భంగా ఆమదాలవలసలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరవ్వాలని కోరారు.

వ్యవసాయశాఖ పనితీరుపై సభ్యుల ధ్వజం

కొత్తూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ ఎం.పావని ఆధ్వర్యంలో ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పలువురు సర్పంచ్‌లు ఏఓ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం కల్పిస్తున్న పలు రాయితీలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి వాటిపై అవగాహన కల్పించకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. సమయపాలన పాటించడం లేదని నిలదీశారు. వరికి తప్ప.. ఇతర పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ చేయడం లేదన్నారు. వీటితోపాటు వరి విత్తనాల పంపిణీ, వైఎస్సార్ ఆసరా, ఫ్యామిలీ డాక్టర్ తదితర కార్యక్రమాలపై చర్చించారు. ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు భాస్కరరావు పాత్రో, జేఈలు మణికంఠ, కిరణ్, సీడీపీఓ విమల కుమారి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బూర్జ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలోని చీడివలస గ్రామంలో జగనన్న మాట-నాని అన్నబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, సర్పంచ్ బూరి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్